ప్రజాశక్తి

సోమవారం 24 ఏప్రిల్ 2023 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా



గన్నవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపి

గన్నవరం సభలో బి.వి.రాఘవులు, కె.రామకృష్ణ



సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-గన్నవరం

నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందనీ, దేశంలో మతోన్మాదాన్ని పెంచిపోషిస్తోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. బీజేపీ ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి...దేశాన్ని కాపాడుదాం పేరుతో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి సభ జరిగింది. బి.వి.రాఘవులు మాట్లాడుతూ కేంద్రం చేస్తున్న తప్పుడు విధానాలతో ప్రజలపై భారాలు పడుతున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి పాలకులు దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ మోడీని విమర్శించాడని పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయించారన్నారు. బిజెపి పాలకులను ఎవరైనా ఎదిరిస్తే సిబిఐ, ఎసిబిలను ప్రయోగిస్తోందని విమర్శించారు. కె.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పాలకులకు రాజ్యాంగంపై (మిగతా 6లో)

అతి పెద్ద ఐటి కంపెనీల్లో

యువతకు ఉద్యోగాలు

- హెచ్‌సిఎల్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు మెరుగైన అవకాశాలు
- కృష్ణాజిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్ డిసి), బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హిందూస్థాన్ కంప్యూటర్స్ లిమిటెడ్ (హెచ్‌సిఎల్) భాగస్వామ్యంతో హెచ్ సిఎల్ టెక్ సాఫ్ట్వేర్ ఉద్యోగాలు పొందే అవకాశాలు ఉన్నాయని కృష్ణాజిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే...భారతదేశపు అతి పెద్ద ఐటి కంపెనీలలో ఒకటైన హెచ్‌సిఎల్‌తో అనుబంధం పొందేందుకు ఉత్తమ మార్గాలు ఉన్నాయన్నారు.



ప్రశ్న : హెచ్ సిఎల్ 'టెక్ బీ', హెచ్ సి ఎల్ 'ఎర్లీ కెరీర్ ట్రైనింగ్' పోగ్రాంకు ఉన్న తేడా ఏమిటి?

జవాబు : హెచ్ సిఎల్ టెక్ బీ ప్రోగ్రాం ఇంటర్మీడియట్ అర్హతతో మాథ్స్ సబ్జెక్ట్ కలిగి 75 శాతం మార్కులతో గణితం, వ్యాపార గణితం సబ్జెక్ట్ 60 శాతం కంటే ఎక్కువ మార్కులతో 2022లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. 2023లో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి ఐటి రంగంలో తమ కెరీర్‌ను ప్రారంభించే అభ్యర్థులు హెచ్ సి ఎల్ ఎర్లీ కెరీర్ ట్రైనింగ్ పోగ్రాంకు అర్హులు. అయితే అభ్యర్థులు ముందుగా హెచ్ సి ఎల్ టెక్ బీ వెబ్ సైట్లో రిజిస్టర్ చేసుకోవాల్సివుంది. నమోదు చేసుకున్న అభ్యర్థులకు ఎంపిక పక్రియ జరుగుతుంది. ఎంపిక ప్రక్రియలో (క్యాట్ క్యారియర్ అప్టిట్యూడ్ టెస్ట్) పరీక్ష, అభ్యర్థులకు క్వాంటిటేటివ్ 10, లాజికల్ రీజనింగ్ 10, వెర్బల్ 10 మార్కులపై ఆన్లైన్లో 30 నిముషాల (మిగతా 6లో)

కిడ్నీ వ్యాధితో మహిళ మృతి



నాగేంద్రమ్మ

ప్రజాశక్తి-తిరువూరు: కిడ్నీ మహమ్మారి తిరువూరులో ఒకర్ని పొట్టనపెట్టుకుంది. సుందరయ్య కాలనీలో కిడ్నీ డయాలసిస్ రోగి అల్లూరి ధనమూర్తి భార్య నాగేంద్రమ్మ (46) గత రెండేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతూ డయాలసిస్ చేయించుకుంటోంది. అయినా ఫలితం లేకపోవడంతో కాలలోని తన నివాసంలో ఆదివారం కన్నుమూశారు. ఎస్టీ పేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేవని, ప్రభుత్వం మట్టి ఖర్చులు రూ.10 వేలు అధి కారు లు ద్వారా ఇప్పించాలని సిపిఎం పట్టణ కార్య దర్శి మేకల నాగేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. లేదంటే మృతదేహంతో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.



వార్త 8లో


ఆకట్టుకున్న కూచిపూడి నాట్య ప్రదర్శనలు

అకాల నష్టం

- పిడుగుపాటుకు ముగ్గురు మృతి
- పలుచోట్ల వరి కుప్పలు దగ్ధం



మొక్కజొన్న, మిర్చి తడవకుండా జగ్గయ్యపేటలో పట్టాలు కప్పుతున్న రైతులు



వత్సవాయిలో...

ప్రజాశక్తి-అవనిగడ్డ

జిల్లాలో ఆదివారం సాయంత్రం అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. అవనిగడ్డ మండలం పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన మత్తి వెంకట్రామయ్య అలియాస్ చిన్నా (53) మొక్కజొన్న కళ్లంపై పరదాలు కప్పుతుండగా పిడుగుపాటు గురై మృతిచెందాడు. చల్లపల్లి మండలం రామాపురం క్లబ్ రోడ్డు ప్రాంతానికి చెందిన కె.నాంచారమ్మ (90) పడుగు శబ్ధానికి గుండెపోటుకు గురై మృతిచెందింది. చల్లపల్లి పట్టణంలోని కమల్ థియేటర్ దగ్గర సైకిల్‌షాపు మస్తాను (57) గుండెపోటుతో మృతిచెందాడు. కోడూరు, మోపిదేవి, చల్లపల్లి ప్రాంతాల్లో పలు వరి కుప్పలు పిడుగుపాటుకు దగ్ధమయ్యాయి. ఉపరితల ద్రోణి వల్ల అవనిగడ్డలో భారీ వర్షం కురిసింది. ఆదివారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో ఈదురుగాలితో కూడిన వర్షం పడటంతో మామిడి, ఉధ్యానవన పంటలకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు వాపోయారు. ఖరీఫ్‌లో పండించిన వరి ధాన్యానికి సంబంధించిన కుప్పలు ఇటీవలకాలంలో నూర్పిళ్లు చేస్తున్నారు. ధాన్యపు రాశులు కళ్లాల్లోనే ఉండగా మొక్కజొన్న పంటకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు విచారం వ్యక్తం చేశారు. డిసెంబర్లో కోతలు సమయంలో మూడు రోజులపాటు వర్షాలు కురిసి వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. మార్చిలో కురిసిన వర్షాల వల్ల ఖరీఫ్ పంట మినుముకు నష్టం జరిగింది. తిరిగి కుప్పలు నూర్చే సమయంలో వర్షాలు కురుస్తుండటంతో ధాన్యం తడిచిపోయిందని రైతులు వాపోయారు. ఆకుకూరలు, కూరగాయలపంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. ఒడల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన మతి వెంకటరామయ్య అలియాస్ చిన్న(53) మతి చెందాడు. మబ్బులు పట్టి ఉరుముల, మెరుపులతో వర్షం పడుతుండగా బొప్పన సుబ్బారావు తన చేను వద్ద మొక్కజొన్న కంకులకు పరదాలు కప్పుతుండగా పిడుగు పడి వెంకట్రామయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వెంకట్రామయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వెంకటరామయ్య మరణంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వెంకటరామయ్య మరణ వార్త తెలిసిన వెంటనే జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, పార్టీ కార్యకర్తలు రామచంద్రపురం వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి (మిగతా 6లో)

అగ్ని ప్రమాదాల నివారణకు 'హైఅలర్ట్'

- నీరు, ఇతర ఎక్యుప్‌మెంట్స్ అందుబాటులో..
- కొరతగా ఉన్న సిబ్బంది స్థానంలో హోమ్‌గార్డుల కేటాయింపు
- ఖాళీల భర్తీకి ప్రభుత్వం చర్యలు
- ఎన్‌టిఆర్ జిల్లా డిఎఫ్ఒ శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-విజయవాడ : వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా అగ్నిమాపకశాఖాధికారి బి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. జిల్లాలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, రానున్న ఈ రెండు, మూడు మాసాల్లో కూడా ఏ విధమైన అగ్ని ప్రమాదాలు జరగకుండా, ముందస్తుగానే తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు డిఎఫ్ఒ వివరించారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా ఫైరాఫీసర్స్, సిబ్బందిని ఎప్పటికప్పుడు ఎలర్ట్‌గా ఉంచుతూ, నీటి సదుపాయం, ఎక్యుప్ మెంట్స్‌ను ప్రతి ఫైర్ స్టేషన్ పరిధిలో అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. విజయవాడ సిటీతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న 10 ఫైర్‌స్టేషన్ల పరిధిలో 15 అగ్నిమాపక వెహికల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ వేసవిలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, జిల్లా వ్యాప్తంగా స్టేషన్లు, సిబ్బంది తదితర విషయాలను ప్రజాశక్తికి డిఎఫ్ఒ శ్రీనివాసరావు ప్రత్యేక ఇంటర్వ్యూనిచ్చారు.

ప్రశ్న: అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరించగలరు?

జవాబు: గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండటానికి, ఒక వేళా అనుకోకుండా ప్రమాదాలు సంభవించినా ప్రాణ, అస్తి నష్టం జరగకుండా తగిన రీతిలో జాగ్రత్తలు తీసుకున్నాం. ముఖ్యంగా నీటిని అందుబాటులో ఉంచడం, వాహనాలు, ఎక్యుప్‌మెంట్స్, సిబ్బ ందిని తదితర అన్ని రకాలుగా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నాం. ఈనెల 14 నుంచి 20 వరకు అగ్ని ప్రమాదాలు, వాటి నివారణపై ప్రజల్లో అవగాహన రావడానికి వారోత్స వాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాం.





ప్రశ్న: జిల్లా వ్యాప్తంగా ఉన్న స్టేషన్లు, వాటి వివరాలు తెలపగలరు?

జవాబు: ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తగా 10 ఫైర్ స్టేషన్ల పరిధిలో 15 అగ్ని మాపక వాహనాలున్నాయి. విజయవాడ నాలుగు, కంచికచర్ల, జగ్గయ్యపేట, నందగామ, మైలవరం, తిరువూరు, విసన్నపేట కేంద్రాల్లో ఒక్కొక్క ఫైర్‌స్టేషన్ పని చేస్తున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతి నియోజకవర్గం పరిధిలో ఒక ఫైర్ స్టేషన్ ఉండాలి.

ప్రశ్న: ఈ సీజన్‌లో ఎక్కువుగా ఎటువంటి ప్రమాదాలు సంభవించే అవకాలుంటాయి?

జవాబు: ఈ సీజన్‌లో ఏదొక రూపంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదు. మరీ ముఖ్యంగా రూరల్ ప్రాంతంలోని ఆయా గ్రామాల్లో గడ్డివాములు తగలబడటం జరుగుతుంటాయి. నందిగామ, కంచికచర్ల తదితర ఏరియాల్లో ఎక్కువుగా జరుగుతుంటాయి. ఇటీవల జగ్గయ్యపేట ప్రాంతంలో రూ. 10 లక్షల విలువ చేసే మిర్చి పంట అగ్నికి ఆహుతయింది.

ప్రశ్న: విజయవాడ నగరంలో అగ్ని ప్రమాదాల నివారణకు ఇటీవల తీసుకొచ్చిన కొత్త పరికరం ఎటువంటిది?

జవాబు: పెద్ద పెద్ద భవనాలు, అపార్టుమెంట్స్‌లో అనుకోకుండా అగ్నిప్రమాదాలు సంభవిస్తే అటువంటి వాటిని కూడా త్వరగా ఆర్పడానికి, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పెద్ద యంత్రాన్ని విజయవాడలో ఉంచడం జరిగింది. 85 మీటర్ల ఎత్తు వరకు దీని ద్వారా నివారించవచ్చు. టరన్‌టేబుల్ ల్యాడర్ (టిటిఎల్) ఫైర్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ చేసే సదుపాయం దీని ద్వారా ఉంటుంది. రూ. పది కోట్లతో ఇతర దేశాల నుంచి ఈయంత్రాన్ని దిగుమతి చేసుకోవడం జరిగింది.

ప్రశ్న: జిల్లా వ్యాప్తంగా సిబ్బంది వివరాలు తెలపగలరు?

జవాబు: క్షేత్ర స్థాయిలో పని చేయాల్సిన సిబ్బందిలో ఉన్న కొరతను నివారించే దానిలో భాగంగా హెూమ్‌గార్డ్సుతో పని చేయించడం జరుగుతంది. జిల్లా ఫైరాఫీసర్ (డిఎఫ్ఒ), ఎడిఎఫ్ఒ ఉన్నారు. అయితే స్టేషన్ ఫైరాఫీసర్స్ ఎనిమిది మందికి ఏడుగురు పని చేస్తున్నారు. ఒకటి భర్తీ చేయాల్సి ఉంది. అలాగే లీడ్ ఫైర్‌మెన్స్ 35 మంది ఉన్నారు. డ్రైవర్ ఆపరేటర్స్ 36 మందికి 35 మంది ఉన్నారు. ఫైర్‌మెన్స్‌కు 107 మందికి 91 మంది పని చేస్తున్నారు. 16 మంది గత రెండు సంవత్సరాల నుంచి ఖాళీగా ఉండగా వీరి స్థానంలో హెూమ్‌గార్డులను ఉపయోగించి పని చేయిస్తున్నాం. అలాగే పెట్రోల్, ఆయిల్, లూబ్రికెంట్ (పిఒఎల్)కు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 40 లక్షలు కేటాయించారు. అదే గతేడాది రూ. 30 లక్షలు కేటాయింపులు చేశారు.

ప్రశ్న: ఏఏ నిర్మాణాలకు సంస్థ సర్టిఫికెట్ అవసరం ఉంటుంది?

జవాబు: జి+1 హైట్‌కు మించి నిర్మించే స్కూల్స్‌కు, అలాగే మల్టిఫ్లెక్స్‌ల నిర్మాణాలకు అగ్నిమాపక సంస్థ అధికారులు సర్టిఫై చేయాల్సి ఉంటుంది.

నేడు కలెక్టరేట్లో 'స్పందన'

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహిస్తారని, ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ డిల్లీ రావు అన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం

నగరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి స్పందన కార్యక్రమం నిర్వహిస్తామని సబ్ కలెక్టర్ అదితి సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.డివిజన్ పరిధిలోని ప్రజలు తమ వినతులను స్పందన కార్యక్రమంలో అందించి పరిష్కరించుకోవాలని సబ్ కలెక్టర్ అదితిసింగ్ అన్నారు. డివిజన్ స్థాయి అధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరి హాజరు కావాల్సి ఉంటుందని సబ్ కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



స్వామిదాస్ దంపతులను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

బహిరంగ చర్చకు అనుమతుల్లేవు : సిఐ

ప్రజాశక్తి - తిరువూరు : నియోజకవర్గ అభివద్ధిపై సోమవారం తిరువూరులో బహిరంగ చర్చకు వస్తా మని వైసిపి, టిడిపి నాయకులు చేసిన సవాళ్లకు ప్రతి సవాళ్లకు ఎటువంటి అనుమతులు లేవు సీఐ ఆర్. భీమరా జు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భావోద్వేగా లతో సవాళ్ళు చేసుకోవటం సరైంది కాదన్నారు. ఇదిలావుండగా సవాల్, ప్రతి సవాల్ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర నాయకులు నల్లగట్ల స్వామిదాస్ ను, జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ నల్లగట్ల సుధారాణిని పోలీ సులు హౌస్ అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే రక్షణనిధి సవాల్ ను స్వీకరించి బహి రంగ చర్చకు రాకుండా ముందస్తు అరె స్టులు చేయించటం పట్ల స్వామిదాస్ మండిపడ్డారు.

ఆర్వో ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని రామచంద్రుని పేట గ్రామంలో ఆదివారం 5 లక్షల రూపాయలతో బొండాడ బ్రిక్స్ కంపెనీ వారి సహకారంతో నూతనంగా నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్, స్మశాన వాటికలె నూతన బోర్ల ను శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ మద్దుల రామకష్ణ, బొండడ కంపెనీ యాజమాన్యం, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



భూపంపిణీతోనే సామాజిక న్యాయం



మాట్లాడుతున్న కోటా కళ్యాణ్

ప్రజాశక్తి-విజయవాడ : ప్రభుత్వ రంగం బలోపేతం చేయడంతో పాటు భూ పంపిణీ జరిగినప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కోటా కళ్యాణ్ పేర్కొన్నారు. స్థానిక రాణిగారితోటలోని సుందరయ్య గ్రంథాలయంసెంటర్‌లో మహాకవి శ్రీశ్రీ బహిరంగ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక విధానాలు- సామాజిక న్యాయం అనే అంశంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోటా కళ్యాణ్ మాట్లాడుతూ...పేదలకు ఆదాయం వచ్చే మార్గాలతో పాటు దేశ సంపద సమాన పంపిణీ జరిగిననాడే సమాజంలో సామాజిక న్యాయం జరుగుతుందని, దీనికి దళిత, గిరిజన, మైనార్టీ, ఇతర వెనుకబడిన తరుగతుల వారు ఉద్యమించాలని, దానికి సిపిఎం అండగా నిలుస్తుందని అన్నారు. నేడు దేశంలో నూతన ఆర్థిక విధానాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వేగంగా అమలు చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ వర్గాలకు కారు చౌకగా కట్టబెట్టే పనికి పూనుకున్నాడని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు వారికి అప్పగించడం, ఓడ రేవులు, విమానాశ్రయాలు లీజుకివ్వడం, ఉక్కు పరిశ్రమలను ప్రయివేటు వారికి అప్పనంగా దోచిపెట్టడం, రైల్వేల ప్రయివేటీకరణ, ప్రభుత్వ బ్యాంక్‌ల విలీనం, విద్యుత్ ప్రయివేటీకరణ, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగింపు వంటి చర్యలన్నీ ఆర్థిక సంస్కరణల పర్యవసానమేనని పేర్కొన్నారు. వీటన్నింటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహుకులు డి వరప్రసాద్, వి గురుమూర్తి, పి కృష్ణ, టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



మెగా కంటి వైద్య శిబిరంలో గ్రామ సర్పంచ్ బొల్లినేని పద్మజ

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ ఐకాన్ కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నందిగామ మండలం శ్రీ లక్ష్మి పేరాంటాల్లమ్మ కల్యాణ మండపంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం నందు 135 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 30మందికి శుక్ల ఆపరేషన్ అవసరం అని తెలిపారు. ఐకాన్ కేర్ హాస్పటల్ సిబ్బంది డాక్టర్ నవ్య,అనిత గురవయ్య, రవి పాల్గొన్నారు.

రోబోటిక్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని వజ్ర గ్రౌండ్స్‌లో రోబోటిక్ సెట్టింగ్ లతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను ఆదివారం తూర్పు నియోజకవర్గం వైసిపి ఇంచార్జి దేవినేని అవినాష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోబోటిక్ హీరోస్ ఆకతులలో వీక్షకుల కంటికి ఇంపుగా ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. ఈ రోబోటిక్ ఎగ్జిబిషన్ వేసవి విడిదిగా ప్రేక్షకులను అలరిస్తుందని వెల్లడించారు. రోబోటిక్ సూపర్ హీరోస్ ఆకతులు ఎగ్జిబిషన్ లో ప్రత్యేకంగా ఆకర్షిస్తాయని వీక్షకులకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయని వెల్లడించారు. నిర్వాహకులు కిరణ్, గోపి మాట్లాడుతూ రోబోటిక్ సెట్టింగ్ విజయవాడ వాసులను ఎంతగానో అలరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వేసవిలో నగరవాసుల కోసం ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని అన్నారు.సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్, ఐరన్ మ్యాన్, అక్వా మ్యాన్ జంగిల్ మ్యాన్,హీమ్యాన్, బ్యాట్ మెన్, వకాండ లేడీ, ట్రాన్సఫార్మర్స్, పవర్ రెంజర్స్, హల్క్ డాక్టర్ స్ట్రెంజ్, కెప్టెన్ అమెరికా బొమ్మలు పిల్లలని ఎంతగానో అల్లరించనున్నాయని పేర్కొన్నారు. ఎగ్జిబిషన్లోని సెట్టింగులు చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ఎంతగానో ఆకట్టుకోవడంతోపాటు ఆశ్చర్య చెకితులను చేస్తాయని ఆయన పేర్కొన్నారు.రోబోటిక్ ఎగ్జిబిషన్లో జెయింట్ వీల్, కొలంబస్, టోరాటోరా, బ్రేక్ డ్యాన్స్, చిన్న పిల్లల ఆటవస్తువులు ఈ ఎగ్జిబిషన్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ.. ఇటు చిన్నారులు, అటు పెద్దవారికి ఆహ్లాదంతో పాటూ ఆనందాన్ని పంచుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. కలకత్తా జైపూర్ ఢిల్లీ మహారాష్ట్ర చేనేత కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను ఎగ్జిబిషన్లో ప్రదర్శించారని పేర్కొన్నారు.



ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న దేవినేని అవినాష్

మాదక ద్రవ్య రహిత జిల్లానే లక్ష్యం

జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

సమాజంలో మాదకద్రవ్యాల అరికట్టడంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్ చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు నషా ముక్త భారత్ అభియాన్ ప్రచార కమిటీ, ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యలను రామ్ కుమార్ వెల్లడించారు.

ప్రశ్న : కృష్ణా జిల్లాలో మాదక ద్రవ్యాలు ఎవరైనా వినియోగిస్తున్నట్లు సంబంధిత శాఖల అధికారులు గుర్తించారా ?

జవాబు : సామాజిక న్యాయం, సాధికారత, భారత ప్రభుత్వం వారు దేశంలో 272 జిల్లాలను మాదకద్రవ్యాలు ఎక్కువగా తీసుకునే జిల్లాలుగా గుర్తించింది.

ప్ర: ఎప్పుడు గుర్తించారు. మత్తు పదార్థాలు ఎక్కువ వినియోగించే వాటిలో ఏయే జిల్లా లు ఉన్నాయి?

జ : 2020లోనే గుర్తించారు. అందులో మన రాష్ట్రంలో తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, కృష్ణాజిల్లాలు ఉన్నాయి.

ప్ర : నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ : మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నియంత్రణ ఎస్ఇబి, పోలీస్ శాఖలు తీసుకుంటాయి. మా శాఖ తరపున వాటికి అలవాటు పడిన వారికి కౌన్సిలింగ్ ఇప్పించి వాటి నుండి వారిని విముక్తి చేయడమే లక్ష్యం,ఇందుకు అవసరమైన అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం.

ప్ర : ఇప్పటి వరకు ఎన్ని అవ గాహన సదస్సులు నిర్వహించారు?



జ : ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా సుమారు పది వరకు అవగాహనా సదస్సులు కళాశాలల్లో నిర్వహించాం.

ప్ర : ఎప్పటి నుండి కేంద్ర ప్రభుత్వం ఇటువంటి నియంత్రణ చర్యలు చేపట్టింది?

జ : కరోనా తర్వాత 2.0 పేరుతో కేంద్ర ప్రభుత్వ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలను వివరిస్తున్నాం. వీటి వల్ల నష్టాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు కూడా అందిస్తున్నాం. మాదకద్రవ్యాల దుర్వినియోగం సమస్యను పరిష్కరించటానికి పాఠశాలలు, కళాశాలల విద్యార్థులపై పోలీస్ అధికారులతో నిఘా ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు.

ప్ర : తెలిసో తెలియకో వీటికి అలవాటు పడిన వారిని ఏ విధంగా విముక్తులను చేస్తున్నారు?

జ : ఇలాంటి వారి కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో డి అడిక్షన్ సెంటర్లు పని చేస్తున్నాయి. గన్నవరంలో ఉన్న సీత డి అడిక్షన్ కేంద్రాల ద్వారా ఇలాంటి వారికి కౌన్సిలింగ్ ఇప్పించి తద్వారా వాటి బారి నుండి విముక్తికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ప్ర : అవగాహన సదస్సులతో వీటి నియంత్రణ సాధ్యమేనా ?

జ : పూర్తిగా నియంత్రణ సాధ్యం కానప్పటికీ వీటి వినియోగం వల్ల జరిగే అనర్థాలు తెలియజేస్తే కొంతవరకైనా నియంత్రణ చేయొచ్చు. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహ పూర్వకంగా మెలగడం ద్వారా మనస్సు విప్పి మాట్లాడే అవకాశం ఉందని, తద్వారా ప్రతి సమస్యను తల్లిదండ్రులతో పంచుకుంటారు. అలాంటప్పుడు వీటిని పూర్తిగా నివారించడానికి సాధ్య పడుతుంది. పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో ఏ విధమైన మాదక ద్రవ్యాలు అమ్మకుండా నిఘా పెట్టేలా కలెక్టర్ ఇప్పటికే పోలీస్ అధికారులకు సూచించారు.

ప్ర : నియంత్రణ, అవగాహనకు ఏమైనా కమిటీలు ఉన్నాయా?

జ : కృష్ణాజిల్లాకు సంబంధించి జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన నషా ముక్త భారత్ అభియాన్ ప్రచార కమిటీ ఏర్పాటు చేశాం. అంతే కాకుండా డివిజనల్ స్థాయిలో సబ్ కలెక్టర్, ఆర్.డి.ఒ వారి అధ్యక్షతన డివిజనల్ కమిటీ,మండల స్థాయిలో తహశీల్దార్ అధ్యక్షతన కమిటీలు ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

వైసిపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి : కొల్లు, కొనకళ్ల

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నం నగర కార్పొరేషన్ పరిధిలో 37, 39 డివిజన్ నుంచి మాజీమంత్రి కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ రావు ఆధ్వర్యంలో 37 డివిజన్ ఇన్చార్జ్ రాయపూడి చిన్ని 39 డివిజన్ ఇంచార్జ్ కట్ట అంజిబాబు



టిడిపి కండువాలు కప్పుతున్న కొనకళ్ల నారాయణరావు, కొల్లు రవీంద్ర

ఆధ్వర్యంలో చింటూరి వీరబాబు మిత్రబృందం ఆదివారం పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర ,కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని యువత తెదేపాలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. అందులో భాగంగానే నగర కార్పొరేషన్ లో 36 37 38 39 డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యువత భవిష్యత్తు నిర్వీర్యం అయిపోయిందని యువత నిరుత్సాహంలో ఉన్నారన్నారు. యువత భవిష్యత్తు కు చంద్రబాబు పాలన ఎంతో అవసరమని యువత భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య, గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్, ఇలియాస్ పాష, పిప్పళ్ళ వెంకన్న, గాదె శ్రీనివాస్,తోమిటి బసవయ్య, సలీం, పీవీ ఫణి కుమార్, కట్ట దుర్గ, భాజాని,ఆరిఫ్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు స్పందన కార్యక్రమం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నంలోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం జరుగుతుందని వివరించారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ

పంచాయతీ పరిధిలోని ఎనిమిదో వార్డులోని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాజీ జెడ్పిటిసి కొల్లూరి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో తొలుత అంబేద్కర్ జగజీవన్‌రామ్ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సి బి ఎం చర్చ్ పాస్టర్ మోజెస్, నిర్వాహకులు కైతేపల్లి రాజేష్, కొల్లూరి సాయిబాబు, కొల్లూరి మోహన్, బందెల పాపారావు, నులకుర్తి చంద్రశేఖర్, ఐడిపాముల బాబురావు, కైతేపల్లి బాబురావు, నులకుర్తి ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కొల్లూరి వెంకటేశ్వరరావు



బహుమతులు పొందిన విద్యార్థులు

ఈ అభ్యాస్‌లో కాకతీయకు స్టేట్ ర్యాంకులు

ప్రజాశక్తి -నందిగామ

హైదరాబాద్ ఐఐటి ఫౌండేషన్ వారు నిర్వహించిన ఏపి ఈ అభ్యాస్ పరీక్షల్లో నందిగామ కాకతీయ అపోలో విద్యా సంస్థల చెందిన 16 మంది విద్యార్థులు స్టేట్ ఫస్ట్, సెకండ్ ర్యాంకులు అందుకున్నారు. ఆదివారం గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన సదస్సులో ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ చేతుల మీదుగా విద్యార్థులు అవార్డులు అందుకున్నారు. 2022- 23 సంవత్సరానికి గాను ఈ అభ్యాస్ వివిధ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్టేట్ ఫస్ట్, సెకండ్ ర్యాంకులు అందుకున్నారు. స్టేట్ ర్యాంకులు సాధించిన కాకతీయ అపోలో విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ కాపా రవీంద్రనాథ్ , డైరెక్టర్ కార్తికేయ అభినందించారు.

అకాల వర్షంతో రైతుల ఇబ్బందులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని ఆదివారం కురిసిన అకాల వనిగండ్ల వానతో రైతులు బెంబేలు ఎత్తారు. కల్లాలలో గల మిర్చి, ధాన్యం, మొక్కజొన్న పంటలు తడవకుండా రైతులు పరదాలు కప్పారు. ఇప్పటికే వరి, మొక్కజొన్న, మిర్చి కోసినటువంటి రైతులు కళ్ళల్లో ఉన్న వాటిని కాపాడుకోవడం కోసం అష్ట కష్టాలు పడ్డారు. గత రెండు రోజుల నుండి వాతావరణం మబ్బులు పట్టడంతో రైతులు ఇంకా కొయ్యాల్సిన ధాన్యాన్ని కొయ్యకుండా ఉన్నారు. **వత్సవాయి :** వత్సవాయి మండలంలో ఆదివారం సాయంత్రం అకాల వర్షాలు కురిసాయి. రైతులు మిర్చి, మొక్కజొన్న, పంటలు వేసిన రైతులు కళ్ళల్లో ఆరబోయటంతో తడవకుండా ఉండేందుకు పట్టాలు కప్పారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గాయత్రి కళ్యాణమండపంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గాయత్రి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కలవకొలను వీరాంజనేయ శర్మ (వామన) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరాల్లో ప్రముఖ వైద్యులు పాల్గొని గ్యాస్ట్రో ఎంటరాలజీ మరియు బిపి, షుగర్ మరియు కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్ కొడాలి శ్రీలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వీరాంజనేయ శర్మ, బ్రాహ్మణ సంఘ నేత, ప్రముఖ న్యాయవాది ఈశ్వర ప్రగడ వెంకట జగన్నాథరావు, ప్రముఖ న్యాయవాదులు ఎలమంచిలి వెంకట రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

పమిడిముక్కల మండల వైసిపి అధ్యక్షులు యలమంచిలి గణేష్

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పేదల సంక్షేమానికి నిరంతరం కృషిచేస్తోందని పమిడిముక్కల మండల వైసిపి అధ్యక్షులు యలమంచిలి గణేష్ చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నవరత్న పథకాల ద్వారా అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పెద్దఎత్తున సాగుతోందన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని ఆదర్శంగా



తీసుకుని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ సచివాలయ వ్యవస్థను వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. గ్రామస్థాయిలోనే ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. లంకపల్లి, తాడంకి, వీరంకి లాకు, అగినపర్రు గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలతోపాటుగా వెల్‌నెస్ కేంద్రాల భవనాల నిర్మాణం జరుగుతున్నాయన్నారు.

పుస్తకాలు పంపిణీ

కంకిపాడు : వరల్డ్ బుక్ డే సందర్భంగా దేవినేని ఆర్మీ లయన్ ఇంజనీర్ రావి సురేష్ బాబు ఆధ్వర్యంలో పుస్తకాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రావి సురేష్ బాబు మాట్లాడుతూ నేటి యువత పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. పుస్తకాలు చదవడం ద్వారా జనరల్ నాలెడ్జ్ పెరిగి చదువుపై పట్టు సాధించొచ్చున్నారు.



ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్షలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలయ పరీక్ష కేంద్రంలో ఐదో తరగతి, ఇంటర్మీ డియట్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం జరిగిన ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 131 మంది విద్యార్థులకు గాను 119 హాజరయ్యారని 12 మంది గైర్హాజరు అయ్యారనీ అలాగే మధ్యాహ్నం జరిగిన ఇంటర్మీడియట్ ప్రవేశానికి 123 మంది విద్యార్థులకు 120 హాజరై ముగ్గురు గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ తబిత తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ సిబ్బంది సహకారంతో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

మైలవరం జూనియర్ సివిల్ జడ్జిగా శైలజ నియామకం



ప్రజాశక్తి-మైలవరం : మైలవరం జూనియర్ సివిల్ జడ్జిగా మద్దిబోయిన శైలజ రానున్నారు. హైకోర్టు జ్యుడీషియల్ విభాగంలో సాధారణ బదిలీలో భాగంగా మైలవరం లో జడ్జిగా పనిచేసిన షేక్ షిరీన్ తూర్పుగోదావరి జిల్లా కాకినాడ ఐదోవ జూనియర్ సివిల్ జడ్జిగా వెళ్ళనున్నారు. కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న మద్దిబోయిన శైలజ మైలవరం జడ్జ్‌గా రానున్నారు.



ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడలోని పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ మండలం పాతపాడులో ఏడు రోజులపాటు జరిగిన ప్రత్యేక శిబిరం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని గ్రామీణ ప్రజల సమస్యలను తెలుసుకోవాలన్నారు. అలాగే ఆ సమస్యల పరిష్కారానికి కషి చేయాలని సూచించారు. సామాజిక సేవా శిబిరాలు సమాజ స్వభావం, ప్రజల జీవనోపాధి గురించి బోధిస్తాయన్నారు. 7 రోజుల ప్రత్యేక శిబిరంలో తమ కళాశాల విద్యార్థులు వైద్య శిబిరాన్ని నిర్వహించడమే కాకుండా పలు అవగాహన శిబిరాలను నిర్వహించారన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారని తెలిపారు. ఈ శిబిరాలు భవిష్యత్తులో విద్యార్థులకు ఉపయోగపడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల డైరెక్టర్ వేమూరి బాబురావు, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల కోఆర్డినేటర్లు పెదపూడి సుభాకర్, దేవిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందుగుపల్లిలో 'ఇదేం కర్మ'

ప్రజాశక్తి-వత్సవాయి : మండలంలోని ఇందుగుపల్లి గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొని గ్రామంలో వీధి వీధిన పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు, చావా నాగేశ్వరరావు, మొల కష్ణారావు, చిట్టూరి రమేష్ బొల్లా వెంకటేశ్వరరావు, ఆవుల రామారావు, హరినాగమల్లేశ్వరరావు, మొల వెంకట్రాములు, హరి కష్ణారావు, రాయల నరసింహారావు పాల్గొన్నారు.

ఎర్రజెండాలతో ఎరుపెక్కిన వీధులు

- మతోన్మాద బిజెపి, మోడీకి వ్యతిరేకంగా హోరెత్తిన నినాదాలు
- ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ప్రచార భేరి పాదయాత్ర విజయవంతం

ప్రజాశక్తి-విజయవాడ : కేంద్రంలోని మోడీ గద్దె దిగాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ ప్రచార భేరి పాదయాత్ర 24వ డివిజన్‌లో ఆదివారం విజయవంతం అయింది. తొలుత డివిజన్‌లోని రెడ్ సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావు, బెల్లపు సోమనాద్రి విగ్రహాలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావుతో పాటు సిపిఐ నాయకులు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత బెల్లపు సోమనాద్రి గ్రంథాలయం సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ప్రచార భేరి పాదయాత్ర విజయాటాకీసు, లెనిన్ సెంటర్, బీసెంట్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పాదయాత్ర జరిగింది. కేంద్రంలో మోడీ గద్దెదిగితేనే దేశానికి రక్ష అని, కమ్యూనిస్టులు చేస్తున్న పోరాటాలకు ప్రజల మద్దతు నివాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమానుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ... దేశంలోని పచ్చి మతోన్మాద బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తూ దేశ సంపదను ఆదాని, అంభానీలకు కారు చౌకగా అమ్ముతూ, దేశాన్ని సర్వనాశనం చేస్తుందని విమర్శించారు. వివిధ రూపాల్లో పన్నుల భారాలు మోపుతూ ప్రజలపై భారాలు వేస్తూ, మరొక వైపున రాయితీల రూపంలో కార్పొరేట్లకు ప్రజల సంపదను మోడీ ప్రభుత్వ దోచిపెడుతుందని అన్నారు. రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మోడీ ప్రభుత్వానికి సలాం చేస్తూ, రాష్ట్రంలోని విశాఖస్టీల్ ప్యాక్టరీ, ఇతర వనరులను ఆదానీకి కట్టబెడుతున్నా... ఈ పార్టీలు నోరుమెదపకుండా ఉండటం దారుణమన్నారు. మోడీని గద్దెదింపాలని సిపిఎం, సిపిఐ పార్టీలు చేస్తున్న పోరాటానికి ప్రజలు కలిసి రావాలని కోరారు. సిపిఐ నాయకులు వీరాంజనేయులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పోతేనే దేశానికి రక్షణ అని అన్నారు. రాష్ట్రాభివృద్ధిని విస్మరించిన అధికార వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మోడీకి అమ్ముడుపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె శ్రీదేవి, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నాయకులు కె దుర్గారావు,టి ప్రవీణ్, కె సరోజ, కె గురుమూర్తి, సుబ్బారావు, లక్ష్మణ, గౌరి, ప్రసాద్, బాబూరావు, సిపిఐ జిల్లా నాయకులు నక్కా వీరభద్రం, నాయకులు పి దుర్గాంబ, కృష్ణ, కరుణ పాల్గొన్నారు.

కృష్ణలంక 22, 21, 20 డివిజన్ల పరిధిలో...

కృష్ణలంకలోని 20, 21, 22 డివిజన్లలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఇరుపార్టీల జెండాలు రెపరెపలాడాయి. రెండు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో బ్యానర్లు చేబూని వీధి వీధికి ప్రచార భేరీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా ప్రతి కూడలిలో సాగిన నాయకుల ప్రసంగాలు ప్రజలను విశేషంగా ఆలోచింప చేశాయి. కార్యక్రమానుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ఇప్పటికయినా బిజెపికి వ్యతిరేకంగా ఈ పార్టీలు గళం విప్పాలని డిమాండ్ చేశారు. సిపిఐ కేంద్ర నాయకులు అక్కినేని వనజ మాట్లాడుతూ...కేంద్రంలోని మతోన్మాద బిజెపి-మోడీ ప్రభుత్వం ప్రజలపై వివిధ రూపాల్లో భారాలు మోపడమే పనిగా పెట్టుకుందని, నిత్యాసవర వస్తువుల దగ్గర నుంచి పెట్రోల్, డీజిల్, గ్యాస్ లాంటి వాటి ధరలు విఫరీతంగా పెంచేసిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, జిల్లా కమిటీ సభ్యులు పి కృష్ణ, తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, కమిటీ సభ్యులు వి గురుమూర్తి, కోరాడ రమణ, వరప్రసాద్, తాతాసాంబయ్య, కాయల లక్ష్మణ, వాజాశ్రీను, టి కృష్ణ, కుమార్, గోపి, ఎ లక్ష్మణకుమార్, సరోజనమ్మ, సిపిఐ రాష్ట్ర నాయకులు దోనేపూడి శంకర్, నాయకులుమూలే సాంబయ్య, నక్కా వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి -ఎ.కొండూరు :** మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించండి, దేశాన్ని కాపాడండి రాజకీయ ప్రచార భేరిలో భాగంగా సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు మండలంలోని మత్రియా తండాలో పొలాల్లో పనిచేస్తున్న కూలీల వద్దకెళ్ళి కరపత్రాలు పంపిణి చేశారు. ఈసందర్భం గా సిపిఎం, సిపిఐ నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిం చి, పథకాన్ని రద్దుచేయాలని చూ స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్య దర్శి జెట్టి వెంకటేశ్వరా వు, సిపిఐ మం డల కార్యదర్శి మేకల డేవిడ్, సిపిఎం నాయకులు పానెం అందరావు, ఆళ్ళ అమ్మిరెడ్డి, ఎం.కష్ణప్రసాద్, ఎం.కుమా ర్ నాయక్, డి. సురేష్, జమలమ్మ, సిపిఐ నాయకులు ఎస్.కె. కరీముల్లా తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ :** పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేసి నిరుద్యోగ యువత యువకులకు ఉపాధి కల్పించాలని సిపిఎం సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నందిగామ పట్టణంలోని రైతు పేట డౌన్ 7,8 వార్డుల్లో ఇంటింటికి తిరిగి సిపిఎం సిపిఐ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, కె.గోపాల్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయాలన్నారు. ప్రజలపై భారాలు మోపే గ్యాస్, నిత్యవసర వస్తు ధరలు పెట్రోలు డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నందిగామ కమిటీ సభ్యులు వి రవిశేఖర్ ,జి గోపి నాయక్, షేక్ హస్సన్,ఎవి నారాయణ సిపిఐ నాయకులు. కట్టా చామంతి, మన్నెం.అంజి , పి.తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం :** బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార బేరీలో భాగంగా మండంలోని కోటికలపూడి గ్రామంలో సిపిఐ, సిపిఎం నాయకులు ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్లకు అనుకూలంగా అంబానీ, ఆదాని జేబులు నింపే ప్రభుత్వంగా బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి జాతి సంపదని కొల్లగొడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు యం యలమందరావు, సిపియం జిల్లా నాయకులు అలేటి విఠల్‌రావు, ఇబ్రహీంపట్నం మండల సిపియం కార్యదర్శి యం. మహేష్, సిపిఐ మండల కార్యదర్శి కన్నా వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు కొండల రావు , బాబ్జి , పాపయ్య, బేబీ సరోజినీ , పార్వతి, వెంకట్రావమ్మ, రాజేశ్వరి ,తుపాకులు చిట్టమ్మ, సిపిఐ నాయకులు జొన్నలగడ్డ కోటేశ్వరరావు మల్లెడు బాబురావు వెంకటేశ్వరరావు రాధా అంజన తదితరులు పాల్గొన్నారు



విజయవాడలోని 24వ డివిజన్‌లో...



విజయవాడలోని 22వ డివిజన్‌లో...



ఇబ్రహీంపట్నంలో...



నందిగామలో...



ఎ.కొండూరులో...

జిల్లా స్థాయి అవార్డులకు 27 గ్రామ పంచాయతీలు ఎంపిక

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని, పూర్వపు కృష్ణా జిల్లాలో 27 గ్రామ పంచాయతీలు 9 థీమ్‌ల లక్ష్యాలను సాధించి రాష్ట్ర ప్రభుత్వం నుండి సర్టిఫికెట్లు పొందేందుకు అర్హత సాధించాయి. ఒక్కో థీమ్‌లో మూడు పంచాయతీలను ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు ఎంపిక చేశారు. ఈ నెల 24న (సోమవారం) కలెక్టరేట్లలో నిర్వహించే జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకల్లో ఎంపికైన పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులకు కలెక్టర్లు జిల్లాస్థాయి అవార్డులలో బాగంగా సర్టిఫికెట్లను అందజేయనున్నారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని దష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం స్థానిక సుస్థిర అభివద్ధి లక్ష్యాలు (ఎల్‌ఎస్‌జిడి) థీమ్‌లలో అవార్డుల పోటీలను నిర్వహించింది. ప్రతి థీమ్ కింద పనితీరు ఆధారంగా, అధికారులు అవార్డులకు గ్రామ పంచాయతీలను ఎంపిక చేశారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం 9 థీమ్‌లను ఎంపిక చేసింది. పేదరికం లేని మరియు మెరుగైన జీవనోపాధి పంచాయితీలు, ఆరోగ్యకరమైన పంచాయితీలు, పిల్లల-స్నేహపూర్వక పంచాయితీలు, నీటి తగినంత పంచాయతీలు, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయితీలు, స్వయం సమద్ధి గల మౌలిక సదుపాయాల పంచాయితీలు, సామాజికంగా సురక్షితమైన పంచాయతీలు, సుపరిపాలనతో కూడిన పంచాయితీలు , స్త్రీ-స్నేహపూర్వక పంచాయితీలు ఆ థీమ్‌లలో ఉన్నాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మొత్తం 975 గ్రామ పంచాయతీల్లో 27 పంచాయతీలు జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం జిల్లా స్థాయి అవార్డులకు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) జె సునీత మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, అన్ని పంచాయతీలు మొత్తం 9 థీమ్‌లలో తమ కీలక ప్రదర్శనలను అప్‌లోడ్ చేశాయన్నారు. ఇతివత్తాల కీలక ప్రదర్శనల ఆధారంగా 27 గ్రామ పంచాయతీలను జిల్లా స్థాయి అవార్డులకు ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు.

ఉమ్మడి కష్ణా జిల్లా స్థాయి అవార్డులు

పేదరికం లేని మరియు మెరుగైన జీవనోపాధి పంచాయితీలు: కానుకొల్లు (మండవల్లి), కంచడం (బంటుమిల్లి), దుగ్గిరాలపాడు (జి కొండూరు)

ఆరోగ్యవంతమైన పంచాయతీలు: చోరగుడి (పమిడిముక్కల), మండవల్లి (మండవల్లి), వెంకటాపురం (మోపిదేవి)

చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీలు: కుంటముక్కల (జి కొండూరు), నరసాపురం (విస్సన్నపేట),మొమ్ములూరు (బాపులపాడు)

నీటి వసతి ఉన్న పంచాయతీలు: కనసానపల్లి (ఆగిరిపల్లి), పెద లంక (కలిదిండి), ఈతవరం (నందిగామ)

క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీలు: తెల్లదేవరపాడు (జి కొండూరు), చిరివెళ్లపాలెం (మచిలీపట్నం), కుంటముక్కల (జి కొండూరు)

పంచాయతీల్లో స్వయం సమద్ధి మౌలిక సదుపాయాలు: సంగమేశ్వరం (నాగాయలంక), పుట్లచెరువు (మండవల్లి), తాడంకి (పమిడిముక్కల)

సామాజిక భద్రత ఉన్న పంచాయతీలు: ఫతేలంక (పమిడిముక్కల), పెదతుమ్మిడి (బంటుమిల్లి), పెయ్యేరు (ముదినేపల్లి)

సుపరిపాలన ఉన్న పంచాయతీలు: చోరగుడి (పమిడిముక్కల), వినగడ (గంపలగూడెం), గడ్డమణుగు (జి కొండూరు)

మహిళా స్నేహపూర్వక పంచాయతీలు: అంబారుపేట (నందిగామ), పెదపాలపర్రు (ముదినేపల్లి), వీరంకి (పేమిడిముక్కల)

కూచిపూడి నాట్యాన్ని అభ్యసించి ఉన్నతులుగా ఎదగాలి

● ప్రముఖ కూచిపూడి నాట్యాచారిణి మంజు భార్గవి

ప్రజాశక్తి - మొవ్వ : కూచిపూడి నాట్యానికి పునాదులే ఉన్నత శిఖరాలకు ఎదగడానికి దోహదపడతాయని సినీనటి, కూచిపూడి నాట్యాచారిణి, కేంద్ర సంగీత నాటక అవార్డు గ్రహీత, కళా రత్న మంజు భార్గవి హితవు పలికారు. నాట్య క్షేత్రమైన కూచిపూడిలో " సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్" పర్యవేక్షణలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సహకారంతో ఈనెల 27వ తారీకు వరకు ఐదు రోజులపాటు నిర్వహించే 'గురుకులం కూచిపూడి నాట్య వర్క్ షాప్' ను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠంలో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన 40 మంది నాట్య విద్యార్థులకు మంజుభార్గవి పలు సూచనలు చేసి మెలకువలు నేర్పించారు. కూచిపూడి నాట్యంలో ఏ విధమైన మార్పులు లేకుండా గురువు పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం వద్ద ఆరు దశాబ్దాల క్రితం తాను నేర్చుకున్న నాట్య విద్యలో నేటికీ అదే బాణీని ప్రదర్శిస్తున్నానన్నారు. ఆనాడు చినసత్యం వద్ద గల శేషు మాస్టరు వద్ద నేర్చుకున్న అడుగులే శంకరాభరణం చిత్రంలో నాట్యం ప్రదర్శించటానికి మూలమని గతాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రతి ఒక్క విద్యార్థి అకుంఠిత దీక్షతో సాధన చేసి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ముందుగా కూచిపూడి నాట్యానికి మూలపురుషులైన శ్రీ సిద్ధేంద్ర యోగి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్ నిర్వాహకురాలు భావన పెదప్రోలు స్వాగతం చేసి నిర్వహించిన సమావేశంలో కళా పీఠం ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకష్ణ, అసోసియేట్ ప్రొఫెసర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్స్. డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని (సంగీతం), పసుమర్తి హరినాధ శాస్త్రి (మదంగం), బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ అవార్డు గ్రహీత వసంత కిరణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. తొలుత నాట్యాచార్యుల ఇలవేలుపైన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సన్నిధిలో విద్యార్థులతో నాట్య ప్రదర్శన చేయించి గురుకులం (పునఃశ్చరణ తరగతులు) కు శ్రీకారం చుట్టారు.శ్రీ బాలాత్రిపురసుందరి గ్రంధాలయ పాలకులు వై.వి ఫణికుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.





జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంజుబార్గవి

పోలీస్‌స్టేషన్ ఆవరణలో పిచ్చిమొక్కల తొలగింపు

ప్రజాశక్తి-పెదపారుపూడి : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. ఎస్ఐ పి.నాగకళ్యాణి అన్నారు. ఆదివారం పెదపారుపూడి పోలీస్ స్టేషన్ ఆవరణలో పిచ్చి మొక్కలు పెరికివేసి అనంతరం మాట్లాడారు. మండలంలో ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యవంతమైన జీవితం జీవించవచ్చని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్ఐలు సత్య నారాయణ, సారధిబాబు, రైటర్ అప్పారావు పాల్గొన్నారు



మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : వేసవి కాలాన్ని దష్టిలో పెట్టుకొని ఏర్పాటుచేసిన చలివేంద్రంలో ఆదివారం కష్ణా జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం సమాఖ్య జగ్గయ్యపేట వారి ఆధ్వర్యంలో అక్షయ తృతీయ సందర్భంగా బంగారుషాప్ సెంటర్‌లోని ఔట్ పోస్ట్ 60 వ రోజు చలివెంద్ర లో మజ్జిగ, దద్దోజనం పంపిణీ చేశారు. దాతల సహాకారంతో కీర్తిశేషులు గోనుగుంట్ల నాగేశ్వరావు ధర్మపత్ని శారదాంబ జ్ఞాపకార్థం వారి కుమరుడు గోనుగుంట్ల ప్రభాకర్, తుమ్మెపల్లి నరేంద్ర, పేరూరి నరసింహారావు, వేముల వెంకట సురేష్‌ల సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిథిగా శ్రీరాం సాయి ప్రసాద్ చేతుల మీదగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కష్ణా జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం సమాఖ్య సేవాకమిటి చైర్మన్ కాకరపర్తి సోమేశ్వరరావు, నోమల సుదర్శన్ పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-వత్సవాయి

మండల కేంద్రమైన వత్సవాయి ంగ్రామంలో చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. పోలీస్‌స్టేషన్ సెంటర్లో ప్రయాణికులకు దాహార్తి తీర్చేందుకు గ్రామ సర్పంచ్ భూక్య సీతమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి యేసపోగు దేవమణి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు రంగు శెట్టి ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబుపై రాళ్లదాడి అమానుషం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : నాలుగు సంవత్సరాల నుండి దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్న నిమ్మకునీరెత్తినట్టు నిద్రిస్తున్న దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు చంద్రబాబు నాయుడుపై రాళ్ల వేయడ తగదనికష్ణాజిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ అన్నారు. ఆదివారం స్థానిక పార్లమెంటరీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ నాయకుల తీరు చాలా ఘోరంగా ఉందని, సీఎం జగన్ మోహన రెడ్డిని మెప్పించడానికి దిగజారుడు పనులు చేస్తున్నారన్నారు. మంత్రి ఆది మూలపు సురేష్ ఎర్రగొండపాలెం లో చొక్కా విప్పి సవాలు చేయడానికి అనాగరిక చర్యగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బత్తిన దాస్, జుజ్జువరపు భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

సాయికళ్యాణికి పరామర్శ



ప్రజాశక్తి - విజయవాడరూరల్ : గన్నవరం అల్లర్ల కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్ పై వచ్చిన తెలుగుమహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి ని పలువురు నాయకులు పరామర్శించారు. జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు దండు రాజు, రైతు నాయకుడు గుంటక సుబ్బారెడ్డి, తెలుగుయువత నాయకుడు గంపా శ్రీనివాస్ , కందుల లీలాకృష్ణ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

'ఆవకాయ'కూ అవస్థలే..

- అందుబాటులో లేని మామిడి ధరలు
- పచ్చడి దినుసులకు రెక్కలు
- ఆకాశంలో రేట్లు...అతిథులకు ఉత్తచేతులేనా?

తింటే ఆంధ్ర ఆవకాయ పచ్చడే తినాలి అనే నానుడి ఈనాటిది కాదు.. మధుర మామిడి ఫలం నుండి తయారు కావడం వల్లే దానికి అంత మంచి నానుడి వచ్చిందేమో అనిపిస్తుంది. అలా నిల్వ పెట్టిన పచ్చడిని ఈ సంవత్సరమంతా అంటే మళ్లీ వేసవి వచ్చే వరకూ తింటుంటారు.. వేడివేడి అన్నంలో ఆవకాయ కలుపుకుని తింటుంటే భలే రుచిగా ఉంటుంది. అమ్మను, ఆవకాయను మరువలేమని తెలుగునానుడి ప్రజలకు తెలిసిందే. ప్రపంచ ఖ్యాతిని ఆర్జించిన ఆవకాయ ఈ ఏడాది ఆంధ్రుల ఇళ్లల్లో కనిపించే అవకాశం తక్కువుగా ఉంది. తెలుగు వారు ముఖ్యంగా ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన వారు ఆవకాయను పట్టడంలో అందే వేసిన చెయ్యి. మన వారు తయారు చేసిన ఆవకాయ ప్రపంచ దేశాల ప్రజలకు అద్భుతమైన రుచిని అందించింది. ఆవకాయ రుచి చూడగానే ఠక్కున గుర్తుకు వచ్చేది ఆంధ్రులే. ప్రత్యేక విధానంలో తయారు చేసే ఈ నిల్వ పచ్చడిని నియమ నిష్టలతో తయారు చేయకపోతే నిల్వ ఉండదనే నానుడి కూడా ఉంది. ఏదేమైనా ఈ ఏడాది ఆవకాయ పేదలు, మధ్య తరగతి వారు పట్టే సూచనలు కనబడటం లేదు. గతంలో ఆవకాయ పచ్చడి పట్టని ఇల్లు లేదంటే అతిశయోక్తి కాదు. ఎంతటి నిరుపేదైనా ఆవకాయ పచ్చడి పట్టాల్సిందే. గతంలో ఒక్కొక్క కుటుంబం 100 నుండి 200 కాయల వరకు పచ్చళ్ళు పట్టేవారు. రాను రాను 50 నుండి 25 కాయలేక పరిమితమైంది. ఈ ఏడాది అసలు పట్టలేని పరిస్థితి దాపరించిందని చెప్పక తప్పదు.



తగ్గిన దిగుబడి

ఈ ఏడాది మామిడి సీజన్‌లో పూతలు గణనీయంగా వచ్చినా వర్షాభావ పరిస్థితులు, అధిక మంచు కారణంగా చిన్న రసాలు దిగుబడి తగ్గడంతో పాటు ఉన్న కాయలకు మంగు, మసి తెగులు చేరడంతో ఆవకాయ పట్టేందుకు ప్రజలు వెనకాడుతున్నారు. మేలు రకం కాయలు కొనాలంటే ధరలు మండిపోతున్నాయి. రైతులు బహిరంగ మార్కెట్లో అమ్మడానికి ధరలు లేకపోయినా విడిగా పచ్చళ్లకు అమ్మే చిరు వ్యాపారులు డజను చిన్న రసాలు రూ.200 నుంచి రూ.300 వరకు చెబుతున్నారు. సాధారణంగా ఆవకాయను చిన్న రసాలతో పడుతుంటారు. ఇవి మిగిలిన కాయల కన్నా అద్భుతమైన రుచిని అందిస్తాయి. వీటి తరువాత తెల్ల గులాబీ రెండో స్థానాన్ని, జలాలు మూడు, నీలాలు నాల్గో స్థానాన్ని ఆక్రమిస్తాయి. అయితే ఈ నాలుగు రకాల కాయలు దిగుబడి 80 శాతం పడిపోయింది. దీంతో ఆవకాయ గత రుచులను నెమరు వేసుకుంటూ నోళ్లలో నీళ్లు ఊరించుకోవడమేనని ప్రజలు అంటున్నారు.

ఆకాశాన్నంటుతున్న దినుసుల ధరలు

ఆవకాయ దాని రూపాన్ని సంతరించుకోవాలంటే ఒక మామిడి ముక్కలే సరిపోదు. అందుకు దినుసులు తోడైతేనే ఘుమఘుమలాడే రుచికరమైన ఆవకాయ జిహ్వ చాపల్యాన్ని తీరుస్తుంది. అయితే ఆవకాయకు అవసరమైన ఆవాలు కిలో రూ.250, మెంతులు రూ.200, వెల్లుల్లి రూ.250, నూనె రూ.170, ఎండుమిర్చి బళ్లారి రూ.200, మామూలు మిర్చి రూ.170 ధరలు పలకడంతో వినియోగదారుడు ఆవకాయ గుర్తొస్తేనే ఆందోళన చెందుతున్నారు. పెరిగిన ధరల ప్రకారం ఓ ఇంటికి అవసరమైన ఆవకాయ పట్టాలంటే రూ.3,000 నుంచి రూ.3,500 వరకు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. గడిచన రెండేళ్లతో పోల్చుకుంటే ఆవకాయకు రెట్టింపు ఖర్చు అవుతున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు.



అతిథులకు ఆవకాయ ఏదీ ?

మామిడి సీజన్ రాగానే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన బంధువులు మామిళ్లు దొరికే నూజివీడు పరిసర ప్రాంతాలకు చేరుకుంటారు. దీంతో వచ్చిన బంధువులకు మామిడి పండ్లతోపాటు ఆవకాయ పట్టి ఆతిథ్య మిచ్చి పంపడం ఆనవాయితీ. ఈ సీజన్‌లో నూజివీడు, గన్నవరం, తిరువూరు, మైలవరం ప్రాంత ప్రజల ఇళ్లు పండుగ వాతావరణాన్ని సంతరించుకుంటున్నాయి. మామిడి పళ్లతోను ఆవకాయ పచ్చళ్లతోను ఆడపడుచులను, అతిథులను గౌరవించి పంపే చక్కని తెలుగు సంస్కారం మనకుంది. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పుణ్యమా అని ధరలు ఆకాశాన్ని అంటడంతో అమ్మను చూసు కుంటూ ఆవకాయను మరచి పోవాలేమో అనే ఆందోళనలో ప్రజలు ఉన్నారు. ఇంకా మామిడి అందుబాటు లోకి రాకముందే ధరలు చూసి అదిరిపోతున్న ప్రజలు పచ్చళ్లకు మామిడి అందుబాటులో వచ్చే సరికి ఏ మేరకు ఉంటుందోనని లెక్కలు కడుతున్నారు.

తయారీ పద్ధతి ఇలా



మామిడికాయలను తడిబట్టతో తుడిచి, ముక్కలు చేసి అందులో జీడి తీసేయాలి. ఒక గిన్నెలో కారంపొడి, ఉప్పు, జీలకర్ర, మెంతిపిండి, పసుపు వేసి ఉండలు లేకుండా బాగా కలియబెట్టాలి. మరో గిన్నెలో నువ్వుల నూనె వేడిచేయాలి.ఈ నూనె బాగా కాగిన తర్వాత ఆవాలు, జీలకర్ర కూడా వేసి పోపు పెట్టాలి. గిన్నెను పొయ్యి మీద నుంచి దింపేయాలి. నూనె చల్లారనివ్వాలి. నూనె కాస్త చల్లారి గోరువెచ్చగా ఉన్నప్పుడు అల్లం, వెల్లుల్లి ముద్దవేసి బాగా కలియబెట్టాలి. దీనివల్ల అందులోని తడిపోయి కమ్మగా ఉంటుంది. పూర్తిగా చల్లారాక కలిపి ఉంచుకున్న పొడుల మిశ్రమాన్ని వేసి మొత్తం కలపాలి. తర్వాత మామిడి ముక్కలు వేసి మొత్తం ముక్కలకు పట్టేట్టుగా కలపాలి. మొత్తం కలిపి శుభ్రమైన, తడిలేని జాడీలో ఆవకాయ వేసి జాగ్రత్తగా మూతపెట్టి ఉంచాలి. మూడు రోజుల తర్వాత మరోసారి ఆవకాయనంతా కలియబెట్టాలి. అంతే నూరించే కమ్మని ఆవకాయ తినడానికి తయారవుతుంది.

-యడవల్లి శ్రీనివాసరావు

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్

రంజాన్ పండుగ సందర్భంగా శనివారం వేలాది మంది ముస్లింలకు రంజాన్ తోఫాను ఐజా గ్రూప్ చైర్మన్, జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ పంపిణీ చేసినట్లు ఆదివారం తెలిపారు. మూడు రోజులపాటు ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫాను ఐజా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గయాజుద్దీన్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో 3 వేల మందికి 30 రకాల నిత్యావసర సరుకుల రంజాన్ తోఫా (కిట్)ను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అబ్దుల్ మున్నా, వీరారెడ్డి, షేక్ ఇస్మాయిల్ ,ఐజా గ్రూప్ సభ్యులు సయ్యద్ అలీ, మహబూబ్, జాఫర్, జబ్బర్, రేష్మ, తేజ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జైనుల ఉపవాస దీక్షల విరమణ



ప్రజాశక్తి-వన్‌టౌన్

జైనుల వర్షితప్ ముగింపు ఉత్సవంలో భాగంగా ఉపవాసదీక్షలను ఆదివారం జైనులు విరమించారు. ఏడాది కాలంగా జైన ఆచారం ప్రకారం వర్షితప్ పేరుతో కొనసాగిస్తున్న ఉపవాసదీక్షలను ఆదివారం వారి ప్రత్యేక కార్యక్రమాల నడుమ విరమించారు. ఈ సందర్భంగా రెండు రోజులుగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం జైన ఆచారాల ప్రకారం పలు విశేష కార్యక్రమాలను నిర్వహించారు. పాతబస్తీలోని శ్రీ సంభవన్యాద్ జైన్ శ్వేతాంబర్ మూర్తిపూజక్ సంఘ్ ఆధ్వర్యంలో రెండు రోజుల ఉత్సవంలో భాగంగా స్థానిక ఎస్‌ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం సామూహికంగా ఉపవాసదీక్షల విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు.సంఘ్ అధికార ప్రతినిధి ప్రవీణ్ రాంకా మాట్లాడుతూ జైన సంప్రదాయంలో పలు సందర్భాల్లో ఉపవాసదీక్షలను ఆచరించటం జరుగుతుందన్నారు. ఆ క్రమంలో వర్షితప్ చాలా గొప్ప దీక్షగా తమ పెద్దలు చెబుతారన్నారు. ఏడాది పాటు దీక్షలో ఉంటారని అందువలనే దీక్షా విరమణ చేసిన వారికి చాలా గొప్ప ప్రాధాన్యతనిస్తామని వివరించారు. పాతబస్తీలోని పలు జైన ఆలయాల్లో అక్షయత తీయ పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష వైధిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే వట్టూరి వారి వీధిలోని జైన మందిరంలో జైన ప్రథమ తీర్థంకరుడు ఆదిన్యాద్‌ప్రభుజీ విగ్రహానికి చెరుకురసం అభిషేకాలను నిర్వహించారు.ప్రముఖ జైనగురువు పరమపూజ్య అభినందన్ చంద్రసాగర్ ఉపదేశమిస్తూ ప్రస్తుత సమాజానికి జైన ధర్మం చాలా అవసరమని అన్నారు. విజయవాడ వంటి నగరంలో వందలాది మంది దీక్షను ఆచరించటం ఆనందాన్ని కలిగించిందన్నారు. దీనివలన తోటి వారి ఆకలిదప్పికలు తెలియటంతో పాటుగా మనస్సును సంస్కరించుకోవటం జరుగుతుందన్నారు. ఇది చాలా అవసరమన్నారు. నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ బోడోతరియా, ప్రధాన కార్యదర్శి పన్నాలాల్ జైన్ ఉపాధ్యక్షులు అశోక్ జైన్, జయంతిలాల్ జైన్, సహాయక కార్యదర్శి భోగిలాల్ జైన్, కోశాధికారి డుంగరమల్ జైన్, సహ కోశాధికారి రాహుల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై దాడి పిరికిపందల చర్య : టిడిపి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఎర్రగొండపాలెంలో చంద్రబాబు నాయుడు పర్యటన అడ్డుకోవడం వైసీపీ పిరికిపందల చర్య అని, వైసీపీ రౌడీ ముకలతో రాళ్లదాడి చేసి స్థానిక మంత్రి చొక్కా విప్పి అంగ ప్రదర్శన చేయడం, ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఒక ఎస్సీ మంత్రిని రోడ్డు మీద నిలబెట్టిన జగన్ రెడ్డిని చూసి సిగ్గుపడాలని పశ్చిమ నియోజకవర్గ ఎస్‌ఎస్‌ఎల్ అధ్యక్షులు ఎర్ర రామారావు విమర్శించారు. ఆదివార ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకి రక్షణ ఇచ్చే కమాండోలపై దాడి చేసి రెచ్చగొట్టి దళితులపై కాల్పులు చేయించాలని కుట్ర చేసిన మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా ఎస్సీ ప్రజల కోసం,మా నిరుద్యోగ యువకులకి ఇన్నోవా కార్లు ఇవ్వడం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మా కోసం ఎంతో కష్టపడ్డారని చెప్పారు. ప్రజల కోసం పరితపించే ప్రతిపక్ష నాయకుడిని నియోజకవర్గాల్లో తిరగకుండా జగన్‌రెడ్డి ఆదేశాలు ఇవ్వటం సరికాదన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బడుగు వెంకన్న, గోపాలం, కత్తి డేవిడ్, వినుకొండ యేసు, బత్తుల కాశీ విశ్వనాధ్,పాణిక వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

అకాల నష్టం

నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు పిడుగుపాటుకు మరణించిన రైతుకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

పలుచోట్ల వరి కుప్పలు దగ్ధం

ప్రజాశక్తి-కోడూరు

ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురవటంతో పిడుగులు దాటికి పలుచోట్ల వరికుప్పలు దగ్నమయ్యాయి. కొన్ని మూగజీవాలు పిడుగుపాటు శబ్దానికి మృతి చెందాయి. కోడూరు మండలం పిట్టల్లంక గ్రామంలో పిడుగుపాటుకు బావి శెట్టి గోపాలరావు సంబంధించిన ఎకరం వరికుప్ప దగ్ధమైంది. వి.కొత్తపాలెం గ్రామంలో పిడుగుపాటుకు ఎకరం 50 సెంట్లు వరి కుప్ప దగ్ధమైంది. లింగారెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని నక్కవానిదారి గ్రామానికి చెందిన దాసరి నారాయణరావు చెందిన రూ.70 వేల విలువ గల పాడే గేదె చనిపోవడంతో నారాయణరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఉల్లిపాలెం గ్రామానికి చెందిన ఉద్దండి సాంబశివరావు పాడిగేదె పిడుగుపాటు శబ్దానికి మృతి చెందింది. ఆదివారం మధ్యాహ్నం పిడుగు పాటుతో కురిసిన భారీ వర్షానికి కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని వీవర్స్ కాలనీలో రోడ్లపై వర్షపు నీరు నిలిచాయి. స్వతంత్రపురం గ్రామపంచాయతీ పరిధిలోని జగనన్న లేఔట్ లో ఇళ్లకు వెళ్లే పరిస్థితి లేదని లబ్ధిదారులు వాపోతున్నారు.

మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపి

విశ్వాసం, నమ్మకం లేదన్నారు. గన్నవరం ప్రాంతం పోరాటాల పురిటి గడ్డ అనీ, సుందరయ్య నడిచిన ప్రాంతమన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ 32 మంది బలిదానంతో సాధించుకున్న ఆంధ్రుల హక్కు...విశాఖ ఉక్కు అన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోడీ రైతులు పండించిన పంట గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నా పట్టించుకోలేదని విమర్శించారు. బ్యాంకుల వేలాది కోట్లు అప్పులు తీసుకుని ఎగవేసిన వారిలో ఎక్కువమంది గుజరాత్‌కు చెందిన వాళ్లేనన్నారు. మోడీ నల్ల డబ్బు తీసుకొస్తాననీ, ప్రజలకు పంచిపెడతానని చెప్పి తొమ్మిదేళ్లు అయ్యిందన్నారు. మోడీ ప్రభుత్వ ఎజెండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అమ్మటమేనన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా కేంద్ర అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు రాబట్టడంలో కూడా రాష్ట్రంలోని పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ దర్శి వర్గ సభ్యులు కె వివి ప్రసాద్, జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి టి.తాతయ్య, సహయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వెలగపూడి ఆజాద్, గన్నవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పెద్ది వాసుదేవరావు, సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, మల్లంపల్లి జయమ్మ తదితరులు పాల్గొన్నారు

గన్నవరంలో కదం తొక్కిన వామపక్షాలు

దేశ ప్రజాస్వామ్యాన్ని సర్వనాశనం చేస్తున్న బిజెపి ఓటమి కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని వామపక్షాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం గన్నవరంలో జరిగిన ప్రజాభేరి యాత్రలో వందలాదిమంది కార్యకర్తలు పాల్గొని కదం తొక్కారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ జాతీయ రహదారి మీదుగా అప్సర థియేటర్ సెంటర్, వీనస్ సెంటర్ మీదుగా ఆగిరిపల్లి రోడ్డు లో నుంచి మూడు బొమ్మల వరకు సాగింది. ఎర్రజెండాలు చేత బూని డౌన్ డౌన్ బిజెపి, మోడీని సాగనంపాలి అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ర్యాలీ ముందు భాగాన బివి రాఘవులు, కె.రామకృష్ణ, వై.వెంకటేశ్వరరావు, ప్రసాద్ తదితరులు నడిచారు. మూడు బొమ్మల సెంటర్ వద్ద జరిగిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిపిఎం కష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, సిపిఐ జిల్లా నాయకులు పెద్ది వాసుదేవరావు, తాతయ్య, సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, ఐద్వా జిల్లా నాయకులు మల్లంపల్లి జయమ్మ, సిపిఎం నాయకులు బేతా శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. టీవీ లక్ష్మణస్వామి వందన సమర్పణ చేశారు. తొలుత ఆహ్వానితులను పెద్ది వాసుదేవరావు వేదిక పైకి ఆహ్వానించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో అందరినీ అలరించారు.

యువతకు ఉద్యోగాలు

వ్యవధిలో ఆబ్జెక్టివ్ పరీక్ష రాయాలన్నారు. ఈ పరీక్షలో ప్రతి సెక్షన్లో 4 మార్కుల పొందిన అభ్యర్థి తదుపరి రౌండుకి ఎంపిక అవుతారు. క్యాట్ (సిఎటి) తరువాత అభ్యర్థికి ఇచ్చిన అంశంపై ఎస్సే రైటింగ్, 25 నిముషాల వ్యవధిలో 150 ప్లస్ పదాలతో ఎస్సేను పూర్తి చేయాల్సివుంటుంది. ఎంపిక కాబడిన అభ్యర్థులకు హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ ఉంటుంది. ఇంటర్వ్యూలో కూడా ఎంపికైన అభ్యర్థులు హెచ్ సిఎల్ నుండి టెక్ బీ పోగ్రాంలో చేరటానికి ఆఫర్ లెటర్‌ను పొందుతారు.

ప్ర : టెక్ బీ ట్రైనింగ్ పోగ్రాంకు కాల పరిమితి తెలుపండి? అభ్యర్థులు ఇంటర్మీడియట్ విద్యార్హతతో మిగిలిపోవాల్సిందేనా?

జ : టెక్ బీ ట్రైనింగ్ పోగ్రాంకు కాల పరిమితి ఒక సంవత్సరం. మొదటి 6 నెలలు క్లాస్ రూం ట్రైనింగ్, అభ్యర్థులకు అవసరమైన ల్యాప్ టాప్, ఇంటర్నెట్ కోసం నెలకు రూ.6500 హెచ్ సిఎల్ వాళ్ళు అందిస్తారు. చివరి 6 నెలలకు అభ్యర్థి ఇంటర్నషిఫ్ కోసం నిర్దేశించిన హెచ్ సిఎల్ క్యాంపసుకు వెళ్లాల్సివుంటుంది. ఇంటర్నషిఫ్ సమయంలో అభ్యర్థికి నెలకు రూ.10 వేలు అందిస్తారు. హెచ్ సిఎల్ టెక్ బీ ట్రైనింగ్ పోగ్రాం కోసం అభ్యర్థులు రూ.1.18 లక్షలు చెల్లించాల్సి ఉంది. ఆర్థికంగా వెనుకబడి చెల్లించలేని పరిస్థితిలో ఉంటే రూ. 30 వేలు చెల్లించి మిగిలిన రూ.88 వేలు కోసం యాక్సిస్ బ్యాంకు ద్వారా ఎడ్యుకేషన్ లోన్ పొందొచ్చు. ఈ లోన్ కోసం అభ్యర్థి ఎలాంటి అదనపు హామీ పత్రాలు సమర్పించాల్సిన అవసరం ఉండదు. కేవలం హెచ్ సిఎల్ అందించే ఆఫర్ లెటర్ సమర్పిస్తే సరిపోతుంది. ఈ లోన్ డబ్బులు, అభ్యర్థి హెచ్ సిఎల్‌లో ఉద్యోగిగా చేరిన అనంతరం నెల జీతంలో ఇఎంఎ రూపంలో తీర్చొచ్చు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థికి ఉద్యోగిగా ఏడాదికి రూ.1.72 నుండి రూ.2.20 లక్షల జీతాన్ని పొందొచ్చు. అలాగే అభ్యర్థులు ఇంటర్మీడియట్ విద్యార్హతతో మిగిలిపోకుండా, హెచ్ సిఎల్‌లో ఉద్యోగం చేస్తూనే, ఉన్నత విద్యలను అభ్యసించడానికి హెచ్ సిఎల్ సహకారం అందిస్తుంది. అందులో భాగంగా బిట్స్ పిలాని, ఎఎంటివై, శస్త్ర, కెఎల్‌యు యూనివర్శిటీలు, ఐఐఎం, ఐఐఎం, ఐఐటి గుహాటి లాంటి విశ్వవిద్యాలయాలతో అనుబంధం కలిగి వుంది. ఆయా యూనివర్సిటీలలో అభ్యర్థులు ఉన్నత విద్యను పొందొచ్చు.

ప్ర : విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు హెచ్ సిఎల్ అనుమతి ఇస్తుందా?

జ : వీటి కోసం ఆర్థికంగా హెచ్‌సిఎల్ సహకారాన్ని అందిస్తుంది. బిట్స్ పీలాని, బిఎస్సి డిజైన్ కోర్సును అందిస్తున్నారు. ఈ కోర్సుల కాలపరిమితి నాలుగేళ్లు అంటే 8 సెమిస్టర్లు. ఇందులో చేరటానికి ఇంటర్మీడయట్‌లో మాథ్స్ అండ్ ఫిజిక్స్‌లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులు అర్హులు. నాలుగేళ్ల కోర్సు కోసం బిట్స్ పిలానీకు రూ.2.42 లక్షలు రుసుం చెల్లించాల్సి ఉంటుంది. అభ్యర్థి ప్రతి సెమిస్టర్లో రుసుం చెల్లించిన రసీదును హెచ్ సిఎల్ పొందు పరిచిన 50 శాతం రుసుం తిరిగి పొందొచ్చు. ఈ కోర్సు చేసిన అభ్యర్థులు బిట్స్ పిలానీలో చదవటానికి కూడా అర్హులు. శస్త్ర విశ్వవిద్యాలయం అందించే బిసిఎ అప్లికేషన్ రుసుం రూ.1.20 లక్షలు, ఎఎంటివై విశ్వవిద్యాలయం అందించే బిసిఎ రుసుం రూ1.80 లక్షలు, బిబిఎ రుసుం రూ 2 లక్షలు, బికాం రుసుం రూ.1.20 లక్షలు. కెఎల్ యు విశ్వవిద్యాలయం అందించే బీసిఎ రుసుం రూ.1.80 లక్షలు, లింనాగపూర్ విశ్వవిద్యాలయం అందించే ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌వెంట్ ప్రోగ్రాం రూ.19.50 లక్షలు, ఐఐటి గోహటి అందించే బీఎస్సి డేటా సైన్సులో ఉన్నత విద్యను పొందొచ్చు. శస్త్రలో విద్యను అభ్యసించిన అభ్యర్థి ప్రతీ సెమిస్టర్లో రుసుం చెల్లించిన రసీదును హెచ్‌సిఎల్ పొందుపరిచి 75 శాతం రుసుం తిరిగి పొందొచ్చు. ఎమినిటీ కోర్సులలో విద్యను అభ్యసించిన అభ్యర్థులు హెచ్ సిఎల్ అందించే రూ.90 వేలు తిరిగి పొందొచ్చు. హెచ్‌సిఎల్‌లో పనిచేస్తూ ఉన్నత విద్యను పూర్తి చేసే అభ్యర్థులు 2 ఏళ్ళు హెచ్ సిఎల్ తోనే సేవా ఒప్పందం అమలును స్వీకరించాల్సి ఉంటుందన్నారు.

ప్ర: హెచ్ సిఎల్ టెక్ బీ పోగ్రాంకు సంబంధించి పరీక్ష ఎప్పుడు ఎక్కడ నిర్వహిస్తారు?

జ : ఈ హెచ్ సిఎల్ టెక్ బీ పోగ్రాంకు సంబంధించి ఈనెల 29న హెచ్ సిఎల్ టెక్నోలజీస్ లిమిటెడ్, గన్నవరంలో రాత, మౌఖిక పరీక్షలు నిర్వహిస్తారు. తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://bit.ly/HCLTB ఆంధ్రప్రదేశ్‌లో తమ పూర్తి వివరాలతో నమోదు చేసుకావాల్సివుంది. అప్లికేషన్ ఫారాన్ని డౌన్లోడ్ చేసి, క్యాంపస్ డ్రైవ్‌కు 10, 12వ తరగతి సర్టిఫికెట్లు జిరాక్స్, 2023 లో ఇంటర్మీడియట్ చివరి సంవత్సరం పరీక్ష రాసి, ఇంటర్మీడియట్ హాల్ టికెట్లతో పాటు 2 పాస్పోర్ట్ సైజు ఫొటోస్, ఆధార్ కాపీలతో ఈనెల 29న ఉదయం 8 గంటలకు గన్నవరం, హెచ్ సిఎల్ టెక్నాలజీస్ కంపెనీ ప్రాంగణానికి రావాల్సివుంది.

ప్ర : ఇంటర్మీడియట్ చదివిన అభ్యర్థులకు హెచ్ సి ఎల్ టెక్ బీ పోగ్రాంపై అవగాహన కల్పించారా?

జ : జిల్లాలోని ఇంటర్మీడియట్ చదివిన అభ్యర్థులు, తల్లిదండ్రులు, కళాశాల సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో హెచ్ సిఎల్ టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రతినిధులతో ఈనెల 26న ఉదయం 10 గంటలకు మచిలీపట్నంలోని స్థానిక పద్మావతి మహిళా హిందూ డిగ్రీ కళాశాలలో హెచ్ సి ఎల్ టెక్ బీ పోగ్రాంకు సంబంధించి అవగాహన సదస్సును నిర్వహించనున్నారు. వివరాల కోసం ఎపిఎస్‌డిసి సిబ్బంది దిలీప్ సెల్ : 9966489796, బాబు వంగా : 9440444033 హెచ్ సిఎల్ ప్రతినిధులు అనిల్ : 8555085030, గురునాథ్ : 7780754278తో సంప్రదించాలి.

మతోన్మాద బిజెపిని గద్దె దించాలి : వామపక్షాల నాయకులు

ప్రజాశక్తి - గుడివాడ

కేంద్రంలో మతోన్మాద బిజెపిని గద్దె దించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి అన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి

కేంద్రంలోని బిజెపి అప్రజాస్వామిక, మతోన్మాద చర్యలను విడనాడాలని కోరుతూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక పంచవటి కాలనీలో ప్రచార భేరి కార్యక్రమం ఆదివారం జరిగింది. నాయకులు ఉపతల ఏడుకొండలు అధ్యక్షత వహించారు. ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ గ్యాస్, పెట్రోల్, డీజిల్‌పై సెస్ రూపంలో రూ.13 లక్షల కోట్లు వసూలు చేశారన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికారన్నారు. తమ్మిశెట్టి లక్ష్మణరావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రయివేటు పరం చేసే యోచనను కేంద్రం విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏసుకోబు ఏసయ్య, పల్లపు ప్రభుదాస్, రేపానికొండ, రజిని, చల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిఇ కింద 445 మంది ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలో విద్యాహక్కు చట్టం (ఆర్‌టిఇ) 12(1)(సి) కింద 445 మంది విద్యార్థులు ప్రైవేటు మేనేజ్‌మెంట్ పాఠశాలల్లో ప్రవేశం కోసం ఎంపికయ్యారని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



మచిలీపట్నంలో ప్రచార భేరీ ర్యాలీ

మోడీని గద్దె దింపండి...దేశాన్ని కాపాడండి

సిపిఎం, సిపిఐ నాయకుల పిలుపు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కష్ణా)

కేంద్రంలోని ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని గద్దె దించేందుకు ప్రజలందరూ ఐక్యంగా కలిసి రావాలని సిపిఎం, సిపిఐ పార్టీలు నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఐ, సిపిఎం మచిలీపట్నం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఓగిస్ పేటలో మతోన్మాద నిరంకుశ బిజెపిని సాగనంపుదామనే నినాదంతో ప్రచార బేరీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ, అదాని, అంబానీ పెట్టుబడిదారులకు దేశ సంపదను దోచిపెడుతోందన్నారు. సిపిఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ ఆ రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని ప్రజలందరూ ఐక్యంగా ఖండించాలన్నారు. ప్రత్యేక హోదా, పోలవరం నిధులు, రాజధాని నిర్మాణం లాంటి వాటిని చేయకుండా ఈ రాష్ట్ర అభివృద్ధిని కుంటుపరుస్తోందన్నారు. సిపిఎం జిల్లా నాయకులు సిహెచ్. రాజేష్, సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు సిహెచ్ జయరావు, టి.చంద్రపాల్, ఎండి యూనస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు ఏ.రమాదేవి ఐద్వా మచిలీపట్నం కార్యదర్శి కే. సుజాత,బి భవాని, మహిళా సమితి జిల్లా నాయకులు రత్నమ్మ, ఏఐటీయూసీ నాయకులు వై. ఈశ్వరరావు, వెంకన్నా , ఈడే రామారావు తదితరులు పాల్గొన్నారు.

కొండాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మండలంలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారిని ఆదివారం అధిక సంఖ్యలో యాత్రికులు



దర్శనం చేసుకున్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్‌బాబు తెలిపారు. సుమారు 19 వేల మంది అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి యొక్క మొక్కుబడులను తీర్చుకున్నారు. యాత్రికులకు ఏ విధమైన అ సౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం గోపి, ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

రావి సురేష్‌బాబు ఆర్థిక సహాయం

కంకిపాడు : కంకిపాడు మండలం ఈడుపుగల్లు



చెక్కును అందజేస్తున్న దేవినేని రాజా, పక్కన రావి సురేష్‌బాబు తదితరులు

గ్రామంలోనిజేసు తిరుహృదయ దేవాలయ వార్షిక మహోత్సవాలు త్వరలో జరగబోతున్నాయి. చర్చిలో అన్నదానికి నిమిత్తం దేవినేని ఆర్మీ లయన్ ఇంజనీర్. రావి సురేష్ బాబు సహాయంతో రూ.3000 ఆర్థిక సహాయం చేశారు. కంకిపాడు మాజీ ఎంపీపీ దేవినేని రాజా చేతులు మీదుగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రావి సురేష్ బాబు మాట్లాడుతూ యేసుప్రభు చల్లని దీవెనలు అందరిపైనా కురిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈడుపుగల్లు సర్పంచ్ పి.ఇందిర,పాదర్ మిల్కీయర్ రాజు,షేక్. షేకర్, పర్వతనేని. రవి,కే.సుధాకర్, పి.సుధాకర్, డి.నిరంజనరావు, బి.సూర్య ప్రకాశరావు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మురుగుతో నిండిన పంటకాల్వ

పంటలు పాడవుతున్నా.. దుర్గంధం వెదజల్లుతున్నా పట్టించుకునే వారేరీ?

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సాగునీటితో గలగల పారిన పంట కాల్వ నేడు మురుగు నీటితో దుర్గంధం వెదజల్లుతోంది. ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లిలో కాల్వ దుస్థితిని సిపిఎం, రైతు సంఘం నాయకులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ కుంచనపల్లిలోని ఆంధ్రరత్న పంపింగ్ స్కీం నుండి ప్రాతూరు, చిర్రావూరు, రామచంద్రపాలెం వరకు సుమారు 3,600 ఎకరాలకు నీరందించిన పంట కాల్వ దుస్థితి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోందని అన్నారు. కుంచనపల్లి పరిసర ప్రాంతాల్లో బహుళంతస్తుల భవనాలు నిర్మితమయ్యాక ఆ భవనాల్లోని వ్యర్థపు నీరంతా పంట కాల్వకే వదులుతున్నారన్నారు. దీనివల్ల కాల్వ పూర్తిగా దెబ్బతిని, మురుగునీటి కాల్వగా మారిందని చెప్పారు. సాగు నీటిలో మురుగు నీరు కలవడం, వాటిని పొలాలకు పెట్టడంతో పంటలన్నీ దెబ్బతింటున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. తమ పచ్చని పొలాలు దెబ్బతింటున్నాయని, మురుగునీరు వలన చర్మ వ్యాధులు వస్తున్నాయని చిర్రావూరు రైతులు పలుమార్లు ఆందోళన చేసినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతు సంఘం ఆధ్వర్యంలో అధికారులను కలిసి రైతుల సమస్యను అనేకసార్లు విన్నవించినా స్పందన లేకపోవడం దుర్మార్గమన్నారు. సిపిఎం మండల కార్యదర్శి డి.వెంకటరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నివాసానికి కిలోమీటర్ల లోపు ఉన్న పంట కాల్వను అధికారులు పట్టించుకోకపోవడం రైతుల పట్ల నిర్లక్ష్యానికి తార్కాణమని అన్నారు. 1965లో కుంచనపల్లిలో ఏర్పాటు చేసిన ఆంధ్రరత్న పంపింగ్ స్కీం ద్వారా ఐదు గ్రామాలకు సుమారు 3600 ఎకరాలకు నీరందెదని, ప్రస్తుతం పంట కాల్వ పూర్తిగా దెబ్బతిని, పొలాలకు నిరందించే పరిస్థితి లేదన్నారు. అంతేకాకుండా రూ.లక్షలతో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నిర్మించిన డ్రెయినేజీలు నిరుపయోగంగా మారాయని,



మురుగు నీటిని పంట కాల్వకు మళ్లించడం సరికాదని అన్నారు. కుంచనపల్లి అరవింద హైస్కూల్ వద్ద పంట కాల్వ దుస్థితి మరింత దారుణంగా మారిందని, పూర్తిగా మురుగునీరుతో దుర్గంధం వెదజల్లుతోందని ఆందోళ వ్యక్తం చేశారు. దీనివలన అంటు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. దోమల ఉధృతి పెరిగి విద్యార్థులకు చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. అపార్టుమెంట్ల నుండి వచ్చే డ్రెయినేజీ నీటిని శుద్ధి చేసి మద్రాసు కాల్వకు మళ్లించాలని, ఇందుకు ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సత్వరమే నిర్మించాలని, పంట కాల్వను బాగుచేయించాలని డిమాండ్ చేశారు. పరిశీలనలో నాయకులు ఎ.రంగారావు, కె.వెంకటేశ్వరరావు, ఎ.రామారావు పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా పంట కాల్వ దుస్థితిని పరిశీలించేందుకు వచ్చిన నాయకులను అరవింద హైస్కూల్ ప్రిన్సిపాల్ బి.ఇంద్రాణి కలిసి మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలు, ప్రభుత్వానిదని అన్నారు. 35 ఏళ్లుగా హైస్కూల్‌ను ఆహ్లాదకరమైన వాతావరణంలో నడుపుతున్నామని, కొంతకాలంగా కాల్వ చుట్టూ వ్యర్థాలతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతోందని చెప్పారు. ఈ దుస్థితిపై తనతో పాటు, విద్యార్థులు కూడా ముఖ్యమంత్రికి లేఖలు రాశామని, అయినా స్పందన, పరిష్కారం లేదని అన్నారు. స్కూలు సమీపంలో ఉన్న పంట కాల్వ దుస్థితి దారుణంగా ఉందని, మురుగునీటి దుర్గంధం వల్ల విద్యార్థులు ముక్కు మూసుకొని మరి స్కూలు వైపుకు వెళ్లే పరిస్థితి దాపురించిందని చెప్పారు. ప్రస్తుతం తాగునీరూ కలుషితమై పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గుతోం దన్నారు. కలుషిత వాతావరణం, మురుగునీరు వల్ల అనారోగ్యానికి గురై పిల్లలు, పెద్దలు జబ్బుల బారిన పడే ప్రమాదం ఉందని చెప్పారు. వ్యర్థాలను, మురుగు నీటిని పంట కాల్వలో మళ్లించకుండా ఎక్కడికక్కడే తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



కాల్వలోని మురుగునీరు.. పరిశీలిస్తున్న నాయకులు

శ్యామ్ కిషోర్ వితరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ

మండల పరిధిలోని దక్షిణ చిరువోలంక గ్రామంలోని అద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయ ప్రహరీ గోడ గేటు నిర్మాణానికి శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు శ్యామ్‌కిశోర్‌నాయుడు రూ.10వేలు విరాళంగా అందజేశారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఆలయ నిర్వాహకులకు ఈ విరాళాన్ని శ్యామ్ కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు సనక రాజమోహనరావు, ఊడా బత్తిన వెంకటరమణ, నామన వెంకటేశ్వరరావు, సనకా గోపాలరావు, కనక సుబ్బారావు, బచ్చు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న శ్యామ్‌కిశోర్‌నాయుడు

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి-భవానీపురం

వేసవి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ అన్నారు. 'సిప్' అబాకస్ క్రియేటివ్ మైండ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో భవానీపురం శివాలయం సెంటర్‌లోని పుచ్చలపల్లి సుందరయ్య గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిప్ అబాకస్ నిర్వాహకులు మధుసూదనరావు, షర్మిళతో కలిసి డి.వి.కృష్ణ ఆదివారం ప్రారంభించారు. తొలిరోజు మజ్జిగను పంపిణీ చేశారు. సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. అలాగే నగరపాలక సంస్థ ద్వారా అన్ని ముఖ్యమైన కూడళ్లలో చలివేంద్రాలు నిర్వహించి వేసవి తీవ్రత నుండి ప్రజలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.సుబ్బారెడ్డి, అచ్చేశ్వరరావు, జి.కృష్ణారెడ్డి, ముఠా వర్కర్స్ యూనియన్ పశ్చిమ సిటీ అధ్యక్షులు వెంకట్రావు (చౌదరి), బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.రాంబాబు, కె.శంకరయ్య పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న డి.వి.కృష్ణ



సభలో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు రాఘవులు



సభకు హాజరైన ప్రజలు

సిపిఎం, సిపిఐ ప్రచారభేరి

గన్నవరం సభ దృశ్యాలు



సాంస్కృతిక కార్యక్రమాల్లో కళాకారులు











ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు



ప్రజాశక్తి-వన్‌టౌన్: ధర్మపథం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దుర్గగుడి మహామండపం ఆరో అంతస్తులో ఆదివారం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఖమ్మంకు చెందిన చెందిన అభినయరుద్ర నాట్యాలయం గురువు కణతాల కె.ఫణిక్రిల్ నేతృత్వంలో పలు భక్తి గీతాలకు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు పలువురిని అలరించాయి. మహాగణపతిం, అయిగిరి నందిని, ఓం నమ: శివాయ, దుర్గె దుర్గే, ఒక పది ఒక పరి, భరత దేవముగ, రాధా సమేత క్రిష్ణ, రామా కళ్యాణం వంటి భక్తి గీతాలకు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను కట్టి పడేశాయి. నయోనిక, రిథి, జయకీర్తన, సాహితీ, త్రిషీక, కమలిక, మోక్షశ్రీ, వైశాలి, వరణ్య, ఇషిక, హర్షిత, లక్ష్మీశ్రావిక, క్రితిక, శాన్వి, ఔన్విక, ఉషశ్విని, యశిత, భవిష్య, అక్షర, హ్రితికలు తమ హావభావాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు పాల్గొన్నారు.

అక్షయ తృతీయ సందర్భంగా దుర్గగుడిలోని వినాయక స్వామి ఆలయం, చిన్న రాజగోపురం వద్ద యాగశాలలో మహాలక్ష్మీ యాగాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, దేవిశెట్టి బాలకష్ణ, చింతా సింహాచలం, బచ్చు మాధవీ కష్ణ, అనుమోలు ఉదయలక్ష్మి, అల్లూరి కష్ణవేణి పాల్గొన్నారు. దుర్గగుడిలో జరిగే నిత్యాన్నదానం పథకానికి గుంటూరుకు చెందిన నోముల నాగ సురేష్, నాగవెంకట శివలక్ష్మి కుటుంబసభ్యులు రూ.1,00,116 ఆదివారం ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ బుద్దా రాంబాబును కలిసి విరాళంగా అందజేశారు.

ముగిసిన చెస్ టోర్నీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

పోరంకిలోని గ్రీన్ స్కూల్లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి రేటింగ్ చెస్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. అండర్-17 బాలికల రేటింగ్ చెస్ ఫైనల్ రౌండ్ పోటీలు ఆదివారం జరిగింది. ఈ టోర్నమెంట్లో గుంటూరుకు చెందిన వి.మోహిత 7.5 పాయింట్లు సాధించి ప్రథమ స్థానం, ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన సిహెచ్.శార్వాణి రెండవ స్థానం, కష్ణా జిల్లాకు చెందిన కె.భువన మూడో స్థానం సాధించారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు టోర్నమెంట్ డైరెక్టర్ పి.రేణుక, కష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రెటరీ ఎన్. ఎం.ఫణికుమార్, ప్రకాశం జిల్లా సెక్రెటరీ నభీ, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్, ఎ.ఉదయ్ కుమార్ బహుమతులు అందచేశారు.





'త్వరలోనే ఉద్యోగులకు మరిన్ని ప్రయోజనాలు'

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఎపి రెవెన్యూ జెఎసి సమావేశం చైర్మన్ వి.యస్.దివాకర్ అధ్యక్షతన ఆదివారం పూజిత కాన్ఫరెన్స్‌హాల్ నందు జరిగింది. ఈ సమావేశంలో రెవిన్యూ జెఎసి సభ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శిలు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెఎసి చైర్మన్ దివాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే ఉద్యోగులకు అనేక ప్రయోజనాలు చేకూర్చిందని, మరెన్నో ప్రయోజనాలు తొందరలోనే నెరవేరుస్తుందనే పూర్తి నమ్మకం ఉందన్నారు. అయితే కొంత మంది ప్రభుత్వం సక్రమంగా చేయడం లేదని, ఉద్యోగులకు జీతాలు సక్రమంగా ఇవ్వడం లేదని చెప్పడం సరైనది కాదన్నారు. ముఖ్యంగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వైఎస్ఆర్ ప్రభుత్వం రాగానే కార్పొరేషన్ ఏర్పాటుచేసి ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నారని అన్నారు. గతంలో ఉద్యోగ భద్రత లేకుండా ఏడు లేదా తొమ్మిది నెలలకు ఒకసారి జీతాలు ఇచ్చేటప్పుడు ఎవ్వరూ మాట్లాడలేదన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎ అసిస్టెంట్స్ అధ్యక్షులు జి.ధైర్యం, రెవెన్యూ కంప్యూటర్స్ అపరేటర్స్ రాష్ట్ర అధ్యక్షులు జె.సూరిబాబు, పి.జోసెఫ్, సర్వేయర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.సాయిబాబు పాల్గొన్నారు.

దారి చూపే దివ్వెలు పుస్తకాలు

ప్రజాశక్తి-విజయవాడ

'పుస్తక దినోత్సవం - పుస్తక ప్రదర్శన' కార్యక్రమం స్థానిక ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ జమల పూర్ణమ్మ మాట్లాడుతూ పుస్తకాలు దారి చూపే దివ్వెలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాదికారిణి కె.రమాదేవి, గ్రేడ్-3 గ్రంథ పాలకురాలు వై.ధనలక్ష్మి, రికార్డ్ అసిస్టెంట్ కె.రాంబాబు, గోపాలరావు, దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు. విజ్ఞానాన్ని అందించేది పుస్తకమని చిత్తరంజన్ గ్రేడ్-2 గ్రంథాలయం అధికారి పి సంపత్‌కుమార్ అన్నారు. సత్యనారాయణపురలోని చిత్తరంజన్ గ్రంథాయలంలో పుస్తక దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగడానికి ఎంతోమంది జీవితాలు వారు ఎదుర్కొన్న కష్టాలు అక్షర రూపంలో అందించి ధైర్యం ఇచ్చేది పుస్తకమేనన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో విహరించడం ద్వారా తాత్కాలిక వినోదం పొందుతున్నారని, అవసరమైన విజ్ఞానం పుస్తకాల్లో దాగి ఉందని గ్రహించాలన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా చిన్నారులకు 'నీకు నచ్చిన నీతి కథ' అను అంశంపై వ్యక్తత్వం పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

